క్లుప్తంగా

బహుమతులు అందజేత

భానుపురి : సూర్యాపేట ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో నడుస్తున్న డీలక్స్ బస్సుల్లో ప్రయాణించి లక్కీ డ్రా ద్వారా ఎంపికైన మహిళా ప్రయాణికులకు శుక్రవారం ఆర్టీసీ డిప్యూటీ రీజినల్ మేనేజర్ మాధవి బహుమతులను అందజేశారు. నల్లగొండ రూట్‌లో బి.మాధవి ప్రథమ బహుమతి, నాగలక్ష్మి ద్వితీయ బహుమతి గెలుపొందగా హైదరాబాద్ రూట్‌లో లత ప్రథమ బహుమతి, ఉష ద్వితీయ బహుమతులు పొందారు. అలాగే హనుమకొండ రూట్‌లో మంజుల, సుమలతలు ప్రథమ, ద్వితీయ బహుమతులు పొందారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ సురేందర్, అసిస్టెంట్ మేనేజర్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

తీరనున్న ఇసుక కొరత



ముకుందాపురం శివారులోని పాలేరు వాగును పరిశీలిస్తున్న తహసీల్దార్

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఇసుక – మన వాహనం పథకంతో సామాన్య ప్రజలకు ఇసుక కొరత సమస్య తీరనుందని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. శనివారం ఆయన మైనింగ్, ఇరిగేషన్ అధికారులతో కలిసి ముకుందాపురం గ్రామ శివారులోని పాలేరు వాగులో ఇసుకను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇసుక బుకింగ్ మొదలైందని, దూరాన్ని బట్టి రేటు నిర్ణయిస్తున్నట్లు తెలిపారు. ఇళ్లు కట్టుకునే వారికి ఇసుక సమస్య తీరనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'మన ఇసుక వాహనం'పై అవగాహన

నూతనకల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మన ఇసుక వాహనం విధానంపై తహసీల్దార్ కార్యాలయంలో ఈ నెల 25న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ మహేంద్రనాథ్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడారు. ఇసుక రవాణా చేయాలనుకునే ట్రాక్టర్ యజమానులు ఇసుక ట్యాక్సీ పథకంలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఇసుక మేనేజ్‌మెంట్ సొసైటీ సూర్యాపేట పేరున రూ. 20వేలు డీడీ తీయడంతో పాటు ట్రాక్టర్ రిజిస్ట్రేషన్ పత్రాలు, యజమాని బ్యాంకు ఎకౌంట్, ఆధార్ కార్డు, ఇన్సూరెన్స్ పత్రాలు, పొల్యూషన్ పత్రాలు జతచేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు.

పాదయాత్రను విజయవంతం చేయాలి

తిరుమలగిరి : ఈ నెల 24న సూర్యాపేట నుంచి నిర్వహించే తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్రను విజయవంతం చేయాలని ఉద్యమకారులు కొత్తగట్టు యాకయ్య, ఎండీ.రెహమాన్‌అలీ శనివారం ఒక ప్రకటనలో కోరారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారికి ప్రభుత్వం చేయూతనివ్వాలని పేర్కొన్నారు.

నిత్య అఖండ దీపారాధన

అర్వపల్లి : కార్తీకమాసం సందర్భంగా మండల పరిధిలోని పర్సాయపల్లిలో జంగాల బోడుపై ఉన్న భవాని సమేత జంగమేశ్వరస్వామి ఆలయంలో నిత్య అఖండ దీపారాధనను వైభవంగా నిర్వహిస్తున్నారు. కార్తీకమాసం మొదలైనప్పటి నుంచి నిత్యం ధ్వజస్తంభంపై దీపం వెలిగిస్తూ పూజలు చేస్తున్నారు. శనివారం కార్తీక దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు మోత్కూరి రాజుశర్మ, భక్తులు రాగి అనిల్, బోగోజు శ్రావణ్, కొప్పోజు వెంకన్న, కొత్త సంతోష్‌రెడ్డి, హుస్సేన్ పాల్గొన్నారు.

బీజేపీ శ్రేణుల సంబురాలు

నూతనకల్ : మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ కూటమి అఖండ మెజార్టీ సాధించడం పట్ల మండల కేంద్రంలో బీజేపీ కార్యకర్తలు శనివారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, నాయకులు మాదిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, బత్తిని లింగయ్య, దేవిరెడ్డి వెంకట్‌రెడ్డి, యాస మల్లారెడ్డి, జక్కుల ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహాయుతి కూటమి గెలుపుపై హర్షం

తుంగతుర్తి : మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ మిత్రపక్షమైన మహాయుతి కూటమి గెలుపొందటం హర్షణీయమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బీజేపీతోనే దేశ రక్షణ, రాష్ట్రాల అభివృద్ధి సాధ్యమని అన్నారు.

తప్పులు లేకుండా చూడాలి

అర్వపల్లి : సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్‌లో నమోదుచేసే కార్యక్రమాన్ని శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ ఎం.సత్యనారాయణరెడ్డి పరిశీలించారు. డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూసుకోవాలని ఆపరేటర్లకు సూచించారు. కార్యక్రమంలో సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు సీహెచ్. నర్సింహరాజు, శిల్పిక, ఏపీఓ ఉపేందర్, పంచాయతీ కార్యదర్శులు, సీఓలు పాల్గొన్నారు.



డేటా ఎంట్రీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ

తుది దశకు కుటుంబ సర్వే

- తిరుమలగిరి మండలంలో 96.1 శాతం పూర్తి

తిరుమలగిరి : తిరుమలగిరి మండలంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ కుల సర్వే తుది దశకు చేరింది. ఈ నెల 9వ తేదీన ప్రారంభమైన సర్వే 22వ తేదీ వరకు 96.1 శాతం పూర్తయింది. మరో రెండు రోజుల్లో మొత్తం పూర్తి కానున్నది. మండలంలో 7194 కుటుంబాలు ఉండగా ఇప్పటి వరకు 6910 కుటుంబాల సర్వే పూర్తయింది. మున్సిపాలిటీలో 6236 కుటుంబాలు ఉండగా 5994 సర్వే పూర్తయింది. ఇప్పటి వరకు మండలంలో సర్వే దాదాపు పూర్తయినట్లే. వాస్తవానికి ఈ నెలాఖరు వరకు సర్వే చేయడానికి సమయం ఉన్నప్పటికీ ఎన్యుమరేటర్లు అనుకున్న సమయానికంటే ముందుగానే పూర్తి చేసుకున్నారు.

ప్రణాళికతో ముందుకు..

సర్వేను అధికారులు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ఒకవైపు సమగ్ర సర్వే పనులు, మరో వైపు ధాన్యం కొనుగోళ్లు ఒకే సమయానికి రావడంతో కొంత ఒత్తిడికి గురయ్యారు. అయినా నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లడంతో విజయవంతమయింది. మండలంలో 62 మంది ఎన్యుమరేటర్లు, మున్సిపాలిటీ పరిధిలో 53 మంది ఎన్యుమరేటర్లు, 11మంది సూపర్‌వైజర్లు సర్వే నిర్వహణలో భాగస్వామ్యమయ్యారు. గ్రామాలలో, మున్సిపాలిటీ పరిధిలో ప్రజల నుంచి పూర్తి సహకారం అందడంతో సర్వేను వేగంగా పూర్తి చేశారు. ఇతర చోట్ల ఉన్న ప్రజలు కూడా సొంతూళ్లలోనే సర్వే చేయించుకోవడానికి ప్రాధాన్యం ఇచ్చారు. ఇక మున్సిపాలిటీ పరిధిలో నివాసం ఉంటున్న కొంత మంది ఇళ్ల యజమానులు సమగ్ర వివరాలు ఇవ్వలేదని తెలుస్తోంది.



తిరుమలగిరిలో సర్వే వివరాల ఆన్‌లైన్ నమోదు పరిశీలిస్తున్న ఆర్డీఓ వేణుమాధవరావు

> **ప్రజలు సహకరించారు**
>
> గ్రామాల్లో, మున్సిపాలిటీ పరిధిలో సర్వేకు వెళ్లిన ఎన్యుమరేటర్లకు ప్రజలు సహకరించారు. ఇప్పటి వరకు మండలంలో 96.1 శాతం సర్వే పూర్తయింది. మరో రెండు, మూడు రోజుల్లో వంద శాతం పూర్తవుతుంది.
>
> – హరిప్రసాద్, తహసీల్దార్

వారంలోగా ఆన్‌లైన్‌లో నమోదు..

ఒక వైపు సర్వే పనులు కొనసాగుతుండగానే మరో వైపు వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేస్తున్నారు. ఇందు కోసం తహసీల్దార్ కార్యాలయంలో 18 మంది, మున్సిపాలిటీ కార్యాలయంలో 11 మంది ఆపరేటర్లను నియమించి వివరాలు నమోదు చేస్తున్నారు. పూర్తయిన సర్వే వివరాలను మరో వారం రోజుల్లో కంప్యూటరీకరిస్తారు.

నేడు కార్తీక మాస వన సమారాధన

ఆత్మకూరు (ఎస్) : మండల పరిధిలోని పాత సూర్యాపేట స్టేజీ వద్ద గల శ్రీ సంతోషిమాత ఉద్యానవన క్షేత్రంలో ఆదివారం కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు శ్రీ సంతోషి రూపా దేవి సేవా సమితి అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్ తెలిపారు. శుక్రవారం ఉద్యానవన క్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 21 సంవత్సరాలుగా సూర్యాపేట సంతోషి మాత దేవాలయం ఆధ్వర్యంలో సంతోషి రూపా దేవి సేవాసమితి సహకారంతో కార్తీక వన సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్తీక వన సమారాధన కార్యక్రమంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం, పార్థివలింగాభిషేకం, గంగానది దీపోత్సవం ,కాశీ నుంచి తెచ్చిన 108 శివ లింగాలతో మహాన్యాస రుద్రాభిషేకం, తులసి పూజలు, ఆమలక పూజలు, సంతోషిమాత పూజలు, తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమ శ్రీశైలం, బెలిదే అశోక్, కొత్త మల్లికార్జున్, యమ వెంకటేశ్వర్లు, ముదిరెడ్డి లింగారెడ్డి, దేవర్శెట్టి సోమయ్య, తాళ్లపల్లి రామయ్య, బ్రాహ్మండ్లపల్లి మనోహర్, బజ్జూరి శ్రీనివాస్, బ్రాహ్మండ్లపల్లి శివప్రసాద్, చింతా వెంకన్న, జగదీశ్వరి, కనక రత్నం, బచ్చు పురుషోత్తం, పలువురు భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

మోటార్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలి

భానుపురి : రైతు, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఈ నెల 26వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే మోటార్ సైకిల్ ర్యాలీని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రైతు, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని అన్నారు. కార్పొరేట్, మతోన్మాద శక్తుల అభివృద్ధికి పాటుపడుతున్నారే తప్ప దేశంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదన్నారు. కార్మిక చట్టాలను రద్దుచేసి పనిగంటలు పెంచుతున్నారని అన్నారు. ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ పేరుతో ప్రభుత్వ రంగ సంస్థలను పెట్టుబడిదారులకు విక్రయిస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మట్టిపల్లి సైదులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి దండా వెంకటరెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు, నాయకులు బచ్చలకూరి స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు అందజేత



నూతన ఉపాధ్యాయులకు సర్వీస్ రిజిస్టర్లు అందజేస్తున్న ఎంఈఓ నకిరేకంటి రవి

పెన్‌పహాడ్ : పీఆర్‌టీయూ టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని నూతన ఉపాధ్యాయులకు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో శనివారం సర్వీస్ రిజిస్టర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ నకిరేకంటి రవి, మండల నోడల్ అధికారి వస్రాం నాయక్ మాట్లాడారు. ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించి విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించాలని వారు కోరారు. విద్యార్థులు అన్ని సబ్జెక్టుల్లోనూ నైపుణ్యం పెంచుకునే విధంగా ఉపాధ్యాయులు శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సంద్యాల వినోద్, నల్లా శ్రీనివాసులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మల్లారెడ్డి, ప్రభాకర్, కందుకూరి శివ, గవాస్కర్‌రెడ్డి, మహ్మద్ జమాల్‌షరీఫ్, అల్లాడి సత్యనారాయణ, సంద సైదిరెడ్డి, వీరబోయిన నాగయ్య, ఎడవెల్లి శ్రీధర్‌రెడ్డి, రాచూరి కృష్ణయ్య, భద్రారెడ్డి, నాగార్జున, రాంరెడ్డి, శ్రీకాంత్, మొగిలి సావిత్ర, మేదారపు శైలజ, హైమావతి, గిరిజ, రేణుక, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోల్లలో అవకతవకలపై విచారణ



విచారణ చేస్తున్న అదనపు డీఆర్‌డీఓ

అర్వపల్లి : బొల్లంపల్లిలోని ఐకేపీలో ధాన్యం కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయని అందిన ఫిర్యాదు మేరకు శనివారం జిల్లా అదనపు డీఆర్‌డీఓ సురేష్‌రెడ్డి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి విచారణ చేశారు. రైతులు, నిర్వాహకులు, రైతు సంక్షేమ సభ్యులతో మాట్లాడి వారి స్టేట్‌మెంట్లను రికార్డు చేసుకున్నారు. విచారణ నివేదికను కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీపీఎం గోవింద్, ఏపీఎం వి.మల్లేష్, సీసీలు పద్మావతి, నగేష్, వీఓఏ పద్మ, కేంద్రం నిర్వాహకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కళాజాతా

మద్దిరాల : ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగా మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గోరెంట్ల, రెడ్డిగూడెం గ్రామాల్లో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో శనివారం ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టీం లీడర్ ఈర్ల సైదులు, గడ్డం ఉపేందర్, మాగి శంకర్, శ్రీకాంత్, వేణు, ఉపేందర్, మంజుల, శిరీషా, రాధ, క్రిష్ణ పాల్గొన్నారు.

ప్రజాపాలన విజయోత్సవాలపై ప్రదర్శన

అర్వపల్లి : రాష్ట్ర ప్రభుత్వ ప్రజాపాలన విజయోత్సవాలపై శనివారం మండల పరిధిలోని కొమ్మాలలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆధ్వర్యంలో కళా ప్రదర్శన నిర్వహించారు. ఆటా–పాటల ద్వారా ప్రభుత్వ పథకాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి జిల్లా అధ్యక్షుడు వెన్నెల నాగరాజు, సభ్యులు ఈర్ల సైదులు, కె.నాగరాజు, ఎం.శంకర్, జి.ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, మేడిపల్లి వేణు, ఉపేందర్, మంజుల, రాధ, శిరీష, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



మద్దిరాలలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సాంస్కృతిక కళా సారథి బృందం

ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన



ముకుందాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్ అమీన్‌సింగ్

మద్దిరాల : మండల పరిధిలోని ముకుందాపురం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహసీల్దార్ అమీన్ సింగ్ శనివారం తనిఖీ చేశారు. నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని అన్నారు. సన్న ధాన్యానికి మద్దతు ధర తోపాటు ప్రభుత్వం బోనస్ అందిస్తుందని తెలిపారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సీరియల్ ప్రకారం కాంటాలను వేయాలని నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ వహీద్, వీబీకే రాజేశ్వరి, రైతు మూరగుండ్ల శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కందిలో సస్యరక్షణ చర్యలపై అవగాహన

తిరుమలగిరి : కంది పంటలో పురుగు నివారణకు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి నాగేశ్వరరావు అన్నారు. మాలిపురంలో రైతులు సాగుచేస్తున్న కంది పంటలను శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలో 250 ఎకరాలలో కంది పంట వేశారని తెలిపారు. కంది పూత దశలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మొగ్గ తొడిగే దశలో మెపిక్ క్వాట్ క్లోరైడ్ 200 లీటర్ల నీటికి కలిపి ఎకరాకు పిచికారీ చేయాలని సూచించారు. పురుగు ఆశించినప్పుడు మోనోక్రోటోపాస్ 2.0 మి.లీ. ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేయాలన్నారు. ఆయన వెంట ఏఈఓ వెంకట్‌రెడ్డి, రైతులు ఉన్నారు.



కంది చేలను పరిశీలిస్తున్న అధికారులు

సీపీఎం మహాసభల కరపత్రాలు ఆవిష్కరణ



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న సీపీఎం నాయకులు

తుంగతుర్తి : సూర్యాపేటలో ఈ నెల 29, 30, డిసెంబర్ 1న జరిగే సీపీఎం జిల్లా తృతీయ మహాసభలను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ కోరారు. ఇంటింటికీ సీపీఎం ప్రచారంలో భాగంగా శనివారం మండల పరిధిలోని రావులపల్లి గ్రామంలో జిల్లా మహాసభల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. సీపీఎం నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు దేవరాజ్, వీరన్న, ఆదిత్య, రామస్వామి, సోమయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

వైద్యఖర్చులకు రూ.2.5లక్షల ఎల్‌ఓసీ అందజేత

నాగారం : మండల కేంద్రానికి చెందిన ఎడ్ల ప్రేమలత భర్త ప్రేమ్‌కుమార్ ఇటీవల అనారోగ్యానికి గురై నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. అయితే అతడు ఆర్థికంగా ఇబ్బందులు పడుతుండడంతో ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకుడు జాజుల వీరయ్య మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంత్రి వెంటనే స్పందించి బాధితుడికి రూ.2.50లక్షల ఎల్‌ఓసీని మంజూరు చేయించారు. ఈ ఎల్‌ఓసీ పత్రాన్ని శనివారం కాంగ్రెస్ నాయకుడు జాజుల వీరయ్య బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నెబోయిన వెంకటభిక్షం పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి చేయూత

తిరుమలగిరి : తిరుమలగిరి మండల పరిధిలోని వెలిశాల గ్రామానికి చెందిన ఎల్లంల రాములు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. మృతుడి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మంజూల సతీష్ గౌడ్ శనివారం రూ.5 వేల ఆర్థిక సాయం, 50కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు వేణురావు, ఎల్లంల యాకయ్య, పొన్నం వెంకన్న, అశోక్ యాదవ్, చిలుకల శ్రీశైలం, రమేష్, లింగయ్య, వీరారెడ్డి, ముత్తయ్య, పుల్లయ్య, కృష్ణ., గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

భక్తుల సహకారంతో దర్గా వద్ద సౌకర్యాలు



దర్గా వద్ద టాయిలెట్ల నిర్మాణం



దర్గా వద్ద ఏర్పాటు చేసిన వీధి లైట్లు

అర్వపల్లి : మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన అర్వపల్లి శివారులోని హజ్రత్ ఖాజా నసీరుద్దీన్ బాబా దర్గా ఉర్సు ఈ నెల 29 నుంచి మొదలు కానుండటంతో భక్తులు ఏర్పాట్లను ముమ్మరం చేశారు. అయితే దర్గా కాంట్రాక్టర్లు సయ్యద్ హబీబ్, సయ్యద్ మహమూద్‌లతో పాటు పలువురు భక్తుల సహకారంతో సుమారు రూ.1.50 లక్షలతో దర్గా వద్ద సౌకర్యాలు కల్పిస్తున్నారు. 365 హైవే నుంచి దర్గా వరకు 60 వీధి లైట్లను ఏర్పాటు చేశారు. అలాగే దర్గాపైన, లోపల వైరింగ్ పనులు చేపట్టి లైట్లు బిగించారు. సుమారు రూ.లక్షతో నాలుగు మరుగుదొడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. దర్గా చుట్టూ, పరిసరాల్లో ఉన్న కంపచెట్లను జేసీబీ, డోజర్లతో తొలగించి మట్టిని చదునుచేయించారు. దర్గా అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఉర్సు నాటికి అన్ని పనులు పూర్తి చేయనున్నట్లు వక్ఫ్‌బోర్డు జిల్లా ఇన్‌స్పెక్టర్ మహమూద్, దర్గా ముజావర్ సయ్యద్ అలీ తెలిపారు.

అయ్యప్ప సన్నిధిలో అన్నదానం

మునగాల: మండల కేంద్రం శివారులోని శ్రీహరిహరసుత అయ్యప్ప ఆలయం ఆవరణలో గల అన్నదాన వితరణ కేంద్రంలో అయ్యప్ప మాలధారులకు అన్నదానం కొనసాగుతోంది. శనివారం అన్నదానానికి దేవరం శ్రీనివాసరెడ్డి – నిర్మల దంపతులు (మునగాల), దేవినేని శ్రీనివాసరావు /జ్ఞాపకార్థం కుటుంబసభ్యులు శ్రీదేవి, దూతప్రసాద్, ఈశ్వరి(మునగాల), అమరోజు రవి –జ్యోతి దంపతులు(మునగాల) సహకరించినట్లు ఆలయ చైర్మన్ తడకమళ్ల శ్రీను గురుస్వామి తెలిపారు.

ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలల్లో అధికారుల తనిఖీ



అర్వపల్లి కేజీబీవీలో బాలికలతో మాట్లాడుతున్న డీఏఓ శ్రీధర్‌రెడ్డి



మద్దిరాల కేజీబీవీలో మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న తహసీల్దార్

తిరుమలగిరి : మున్సిపాలిటీ పరిధిలోని బీసీ హాస్టల్‌ను తహసీల్దార్ బి.హరిప్రసాద్ శనివారం రాత్రి తనిఖీ చేశారు. పరిసరాల పరిశుభ్రత, విద్యార్థుల ఆరోగ్యం, వంట గదులు, భోజనం నాణ్యత, రిజిస్టర్లను పరిశీలించారు. ఆయన వెంట ఆర్‌ఐ ఎండీ మగ్దంబాబా, వార్డెన్ అంజయ్య ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

అర్వపల్లి : కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయాల్లో విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి కోరారు. అర్వపల్లిలోని కేజీబీవీని శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పరిసరాలను, తరగతి గదులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. స్టోర్‌రూంలో కుళ్లిన, వాడిపోయిన కూరగాయలను చూసి సరఫరా చేసే కాంట్రాక్టర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. తాజా కూరగాయలను ఎప్పటికప్పుడు సరఫరా చేయాలని అన్నారు. బాలికలతో మాట్లాడి భోజనం ఎలా ఉందనే విషయాన్ని తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓ నాగరాణి, అకౌంటెంట్ మాధవి, ఏఎన్ఎం స్వాతి, సీఆర్‌టీలు పాల్గొన్నారు.

నూతనకల్ : వసతి గృహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని బీసీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న భోజనం, వంటలో వాడుతున్న నూనె, పప్పులు, కూరగాయలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సునీత, పంచాయతీ కార్యదర్శి శర్మ, వసతి గృహ అధికారులు పాల్గొన్నారు.



తిరుమలగిరి బీసీ హాస్టల్‌లో విద్యార్థులతో మాట్లాడుతున్న తహసీల్దార్ హరిప్రసాద్

మద్దిరాల : హాస్టల్‌లో విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందించాలని తహసీల్దార్ అమీన్‌సింగ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకొని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచిపేరు తేవాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఓ తేజశ్రీ, ఉపాధ్యాయులు, ఆర్‌ఐ వహీద్ పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

అర్వపల్లి : విద్యార్థులు బాగా చదువుకొని మంచి ఫలితాలు సాధించాలని ఎంపీడీఓ ఎం.సత్యనారాయణరెడ్డి కోరారు. అర్వపల్లిలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని శనివారం తనిఖీ చేశారు. హాస్టల్‌లో గదులను, పరిసరాలను, స్టోర్, వంట రూంలను పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారని విద్యార్థులు ఎంపీడీఓకు తెలియజేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి కాటూరి రామానుజాచార్యులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని తహసీల్దార్ లాలు అన్నారు. శనివారం మండల పరిధిలోని అనాజీపురం ఆదర్శ పాఠశాల హాస్టల్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగది, మరుగుదొడ్లు పరిశీలించారు. హాస్టల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు నూతన మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ రంజిత్‌రెడ్డి, కేర్‌టేకర్ ఉమలత పాల్గొన్నారు.



నూతనకల్ : బీసీ వసతి గృహంలో తనిఖీ చేస్తున్న తహసీల్దార్ ఎం. శ్రీనివాసరావు



అర్వపల్లిలోని ఎస్సీ వసతిగృహంలో సరుకులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సత్యనారాయణరెడ్డి



పెన్‌పహాడ్ : అనాజీపురం ఆదర్శ పాఠశాలలో హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న తహసీల్దార్ లాలు

ధాన్యాన్ని మిల్లులకు తరలించాలి

మునగాల : ప్రభుత్వ కేంద్రాల్లో కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ అన్నారు. బరాఖత్‌గూడెం శివారులో మునగాల పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన తనిఖీ చేశారు. ధాన్యం రాశులను పరిశీలించి రైతులతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ కాంటాలు పూర్తయి ధాన్యం బస్తాలు కుట్టేటప్పుడు ట్యాగ్ కూడా ఉండాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ, తహసీల్దార్ వి.ఆంజనేయులు, ఏఓ బుంగా రాజు, సొసైటీ సీఈఓ బసవయ్య, ఆర్‌ఐ రామారావు, ఏఈఓ రేష్మా ఉన్నారు.

వైభవంగా మహా కుంభాభిషేకం

మోతె : రావిపహాడ్‌లోని శ్రీభక్తాంజనేయస్వామి ఆలయంలో శనివారం మహా కుంభాభిషేకం వైభవంగా నిర్వహించారు. ఆలయంలో గణపతి పూజ, అఖండ ప్రతిష్ఠ, వాస్తు హోమం చేశారు. మహోత్సవంలో భాగంగా మహిళలు స్వామివారికి జలబిందెలతో అభిషేకం చేశా రు. ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

నిధుల దుర్వినియోగంపై షోకాజ్ నోటీసులు

చిలుకూరు : మండలంలోని జానకీనగర్ గ్రామ పంచాయతీ నిధులు దుర్వినియోగానికి పాల్పడిన మాజీ సర్పంచ్, మాజీ ఉప సర్పంచ్‌కు శనివారం డీపీఓ షోకాజ్ నోటీసులు జారీ చేశారు. 2013 – 2018 వరకు సర్పంచ్‌గా ఉన్న గుగులోతు నాగేశ్వరరావుకు, 2019 నుంచి 2024 వరకు సర్పంచ్‌గా ఉన్న పంతులు నాయక్ మృతి చెందడంతో ఆ సమయంలో ఉప సర్పంచ్‌గా ఉన్న భట్టు శ్యామ్‌కుమార్‌కు షోకాజ్ నోటీసులు ఇచ్చారు. నోటీసులు అందిన మూడు రోజుల్లో రాత పూర్వకంగా సంజాయిషీ ఇవ్వాలని నోటీసుల్లో పేర్కొన్నారు. కాగా, నిధుల దుర్వినియోగంపై గ్రామానికి చెందిన భట్టు అమృనాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపి, నోటీసులు అందజేసినట్లు ఎంపీడీఓ గిరిబాబు, ఎంపీఓ జగదీష్ తెలిపారు. అదేవిధంగా వీరి కాలంలో పని చేసిన పంచాయతీ కార్యదర్శులు ఎస్‌వీ రామారావు(రిటైర్డ్), ఆర్.సురేందర్, జె.వెంకటేశ్వర్లు(రిటైర్డ్), ఎండీ ఆశియాసుల్తాన్, ఏ.అశోక్, పి.సురేష్, పి.లక్ష్మీప్రవళికకు కూడా షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు.

25న వికలాంగుల సదస్సు

మునగాల : హన్మకొండలో సోమవారం నిర్వహించబోయే భారత వికలాంగుల హక్కుల పోరాట సమితి (బీవీహెచ్‌పీఎస్) రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని తిమ్మారెడ్డిగూడెంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ వికలాంగులకు ఇచ్చిన హామీల అమలు కోసం రాష్ట్ర సదస్సులో ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో మునగాల మండల శాఖ అధ్యక్షుడు గోపిరెడ్డి శేఖర్‌రెడ్డి, నాయకులు ఆరూరి బాబు, అల్వాల రమేష్, గుమ్మడెల్లి ఆంజనేయులు, ధరావత్ లచ్చు, జక్కిరి నర్సమ్మ, భూతం వెంకటమ్మ, పోలదాసు భిక్షమమ్మ, శ్రీరాముల లక్ష్మయ్య, అలియమ్మ, దశరథ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గిద్దె రాజేష్